PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 26-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 264 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## ఆల్చిప్పల కోసం నదిలో దిగి..

### ఒకే కుటుంబంలోని 8మంది మృతి



బెంగళూరు : కర్ణాటకలోని తత్తెహక్కలు నదిలో వేటకు దిగిన ఒకే కుటుంబానికి చెందిన 11 మంది గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. జాలర్ల సాయంతో 8మంది మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో 7మంది మహిళలు, ఒకరు పురుషుడు ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ సమయంలో నదిలో ఆల్చిప్పలు విరివిగా దొరుకుతాయి. దీంతో భత్కళ తాలూకా సిరాలి గ్రామానికి చెందిన ఓ కుటుంబం (14మంది) ఉదయం 10గంటల సమయంలో ఆల్చిప్పల కోసం నదిలోకి దిగారు.

మిగతాది 2లో

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి నడుస్తాం: రూబియో



మిగతాది 2లో

## ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దు



- ఈ ఏడాదిలోనే వరి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లించాం
- తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా అధికారులు వ్యవహరించవద్దు
- వర్షాలతో ధాన్యం తడిచినా కొనుగోలు చేయాల్సిందే

2లో

## 'డిజిటల్ అరెస్టు'తో.. వృద్ధురాలి నుంచి రూ.24 కోట్లు లూటీ



2లో

## కొనసాగుతున్న ఎండల తీవ్రత



### తూర్పుగోదావరి జిల్లాలో 48.3 డిగ్రీలు

- తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత కొనసాగుతోంది. ఏపీలో అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 48.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.
- ఈ మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 48.1, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 47.3, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు**

చిట్యాల (తూర్పుగోదావరి జిల్లా) --- 48.3°C
పిడుగురాళ్ల (పల్నాడు జిల్లా) --- 48.1°C
తణుకు (పశ్చిమగోదావరి జిల్లా) --- 48.1°C
కుక్కునూరు (ఏలూరు జిల్లా) --- 47.3°C
కూనవరం (పోలవరం జిల్లా) --- 47.3°C
నందివాడ (కృష్ణా జిల్లా) --- 47.1°C

17 జిల్లాల్లోని 174 మండలాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటాయి.

రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు ఇలాంటి పరిస్థితులే ఉంటాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 మధ్య బయటకు రావద్దు. అప్రమత్తంగా ఉండండి.

**తెలంగాణలో..**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం కుంచవెల్లిలో --- 46.5°C
మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూర్‌లో --- 46.4°C
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో --- 46.3°C

2లో

## విద్యార్థి మిత్ర కిట్లపై వైకాపాది తప్పుడు ప్రచారం: మంత్రి లోకేశ్



అమరావతి: విద్యార్థి మిత్ర కిట్లు నిలిపివేశామని వైకాపా తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూనిఫామ్, షూ, బ్యాగ్‌లు, పుస్తకాలు ఇవ్వడం లేదనేది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు. పాఠశాలలు తెరిచే నాటికి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ అందిస్తామన్నారు. యూనిఫామ్, బ్యాగులు, బూట్ల పంపిణీ నెలరోజులు ఆలస్యం అవుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా కిట్ల పంపిణీలో కాస్త ఆలస్యం జరుగుతోందన్నారు. అధికారుల ప్రకటనను వక్రీకరించడం జగన్ వంకరబుద్ధికి నిదర్శనమని విమర్శించారు.

## కాలినడకన తిరుమల చేరుకున్న రామ్మోహన్ నాయుడు దంపతులు



2లో

## మొక్క జొన్న కొనుగోళ్లపై సీఎం కీలక నిర్ణయం: మంత్రి తుమ్మల



హైదరాబాద్: మొక్క జొన్న కొనుగోళ్లపై కేంద్రం స్పందించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం ఇప్పటికే కేటాయించిన రూ. 4వేల కోట్లకు అదనంగా మరో రూ. 1800 కోట్లు.. సీఎం కేటాయించారని చెప్పారు. ఈ ఏడాది రబీ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్రంలో మొక్కజొన్న భారీ దిగుబడుల వచ్చిన నేపథ్యంలో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రూ. 1100 కోట్లతో మొక్క జొన్న కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

2లో

## పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు..

### రాజపత్రం విడుదల చేసిన కలెక్టర్



బాపట్ల: బాపట్ల జిల్లా పిట్టలవానిపాలేనికి చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేస్తూ కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదివారం రాజపత్రం విడుదల చేశారు. క్రైస్తవ మతం ఆచరిస్తున్న పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేయాలని కోరుతూ పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలేనికి చెందిన అక్కల రామిరెడ్డి ఫిర్యాదు చేశారు.

2లో

## ప్రభుత్వ పథకాలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం



- జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం అమలు: భట్టి విక్రమార్క
- రాష్ట్రంలోని 1.06 కోట్ల కుటుంబాలకు పథకం ద్వారా లాభం
- ప్రభుత్వ పథకాలపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోంది
- తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఇంటింటి ప్రచారం చేపడతాం
- కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజా సంక్షేమం దెబ్బతిందని భట్టి విమర్శ
- మహిళలకు వడ్డీలేని రుణాలపై గత ప్రభుత్వం హామీ నిలబెట్టుకోలేదన్నారు

ఖమ్మం కార్పొరేషన్: రాష్ట్ర అవతరణ వేడుకను పురస్కరించుకుని జూన్ రెండో తేదీ నుంచి ఇందిరమ్మ బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని, తద్వారా రాష్ట్రంలో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాటిని తిప్పికొట్టేందుకు త్వరలో ఇంటింటి ప్రచారం చేపడతామన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే, అనంతరం అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని పక్కనబెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు.

2లో

# ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయాలి

- అన్ లోడింగ్ లో జాప్యం కాకుండా పర్యవేక్షణ చేయాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ధాన్యం కొనుగోళ్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్



మేకార్తి దినపత్రిక మే-25 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ శరవేగంగా పూర్తి చేయాలని, అన్ లోడింగ్ లో జాప్యం కాకుండా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ వేగవంతం చేయడం, గోదాంలలో నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పరిస్థితులు, ధాన్యం నిల్వ సామర్థ్యం వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ చేయాలని, నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లులకు టార్గెట్ ఇవ్వాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని సూచించారు. రైస్ మిల్లులు, గోదాంలు, అపెరల్ పార్క్ లో హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. తుది దశలో ఉన్న కేంద్రాల్లో కొనుగోళ్లు మరింత వేగవంతం చేసి.. పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని, కేంద్రాల వారీగా ఎన్ని గన్నీ బ్యాగులు అవసరం ఉన్నాయో ముందే తెలుసుకుని, సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. తూకం వేసిన ధాన్యం బస్తాలు తరలించేందుకు సరిపడా వాహనాలను సమకూర్చాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ఈ దిశగా వాహనాలు సమకూర్చేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# సి బి సి పిల్లలకు బహుమతులు అందజేత.

మేకార్తి దినపత్రిక మే 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మండలం నాగపురి గ్రామం షారోన్ ప్రార్థన మందిరంలో పాస్టర్ కర్ణాకర్ మరియు తాళ్లపల్లి జ్యోతి ఆధ్వర్యంలో సి బి సి ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దైవ సేవకులు పి. ప్రభుదాస్, సిబిసి ఆర్గనైజర్ కర్రోల్ల నవజీవన్ విచ్చేయడం జరిగినది. వారు మాట్లాడుతూ చిన్న మొక్కలను మహా వృక్షాలుగా తీర్చిదిద్దాలని, అదేవిధంగా తల్లిదండ్రులకు లోబడాలని, పెద్దలను గౌరవించాలని, చదువుల యందు శ్రద్ధ ఉండాలని అని అన్నారు. చిన్నపిల్లలకు సి బి సి ఆర్గనైజర్ కర్రోల్ల నవజీవన్ మరియు తాళ్లపల్లి జ్యోతి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సమావేశం అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాన్, ఎలీషా, నరసింహులు, యాకోబ్, ప్రశాంత్, స్త్రీలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వరస్వామి ఆలయంలో...కోడె మొక్కు చెల్లించుకున్న కేటీఆర్ తనయుడు హిమాన్షు



వేములవాడ , మే 25,మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం భీమేశ్వరాలయంలో... సోమవారం రోజున తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనుమడు, కేటీఆర్ తనయుడు హిమాన్షు తన స్నేహితులతో కలిసి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సంప్రదాయం ప్రకారం... హిమాన్షు కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం గర్భాలయంలో స్వామివారికి అభిషేకం, విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందించగా, దేవస్థాన ఈఓ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. హిమాన్షు రాకతో ఆలయ ప్రాంగణం ఒక్కసారిగా సందడిగా మారింది. ఆయనను చూసేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు యువత, అభిమానులు పోటీపడ్డారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 41 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

మేకార్తి దినపత్రిక మే 25 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 41 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ



ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# వివోఏ లా దీక్ష కు సంఘీభావం తెలిపిన టీ ఆర్ స్ నేత నూనె మల్లేష్ యాదవ్....

వేములవాడ ఆర్ సి, మే 25, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

కోనరావుపేట మండలంలోని వివోఏల వేతనాలు పెంచాలని దీక్షకు కూర్చున్నారు ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జిల్లా నాయకులు నూనె మల్లేష్ యాదవ్ అక్కడికి చేరుకొని తమ పార్టీ గ్రామ వి వో ఏ లకు అండగా ఉంటుందని మద్దతు తెలిపారు ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు వివో ఏ లతో వెట్టి చాకిరి చేయిస్తూ 5 వేల వేతనాలు ఇవ్వడం అన్యాయం అన్నారు తక్షణమే వాళ్లకు 25 వేల వేతనాలు



ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంత్రి సీతక్క తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వివో ఏ లకు 20వేల వేతనం ఇస్తామన్నారు ఇస్తామన్న మాట మర్చిపోయారన్నారు సీతక్క టీఆర్ఎస్ చెబుతున్న వివో ఏ న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నెరవేర్చాలని కోరారు రెండేళ్లు ఓపిక పడితే తెలంగాణ ప్రజల కష్టాలు తీరిపోతాయని కవితమ్మ ముఖ్యమంత్రి అయిన తర్వాత వివో ఏ లకు అండగా ఉంటారని అన్నారు ఉచిత విద్య ఉచిత వైద్యం సామాజిక తెలంగాణ రైతు సంక్షేమం మహిళా సాధికారత యువత ఆర్థిక ప్రోత్సాహం పాంచ జన్య పాలనతో నవ తెలంగాణ నిర్మిస్తామన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కోనరావుపేట మండల నాయకులు కులేరు వినయ్ కుమార్ లక్కం సతీష్ వేములవాడ పట్టణ నాయకులు తోట కనకయ్య వావిలాల లక్ష్మణ్ వివో ఏల మండల జేఏసీ నాయకులు మనీషా సంధ్య సుధీష్ణ జోష్ణ సాగర్ శ్రీనివాస్ వివో ఏ లు తదితరులు పాలొగొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

- ప్రధానోపాధ్యాయులు బన్నాజీ

వేములవాడ, మే 25, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



పి ఎం శ్రీ జెడ్పి హెచ్ఎస్ గర్ల్స్ వేములవాడ పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బన్నాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని, అందుకోసం చదువుతో పాటు ఆటలు, యోగా, వ్యాయామం, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని సూచించారు. వేసవి కాలంలో విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సమ్మర్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కర్రసాము, నాంచాక్, యోగా మరియు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఏపీసి చైర్‌పర్సన్ అఖిల, ఉపాధ్యాయులు బోజ్జ కృష్ణ, మ్యాదారం హరికృష్ణ, బాలరాజు, యాదగిరి, సరిత, ఇన్స్ట్రక్టర్లు సుధారాణి, దివ్య, సాయి సుమ మరియు వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన ఝావీశ్రీ సమ్మర్ క్యాంప్ బహుమతులు అందజేసిన ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్

రుద్రంగి, మే 25, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఝావీ శ్రీ సమ్మర్ క్యాంప్ క్రీడా పోటీలు ముగిసినట్టు హెడ్ మాస్టర్ సమ్మిరెడ్డి తెలిపారు. సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఇఓ రామకృష్ణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్ పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు వేసవి సెలవుల్లో టైం వృధా చేయకుండా క్రీడాలపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల సృజనాత్మకత మేధస్సు,వ్యక్తిత్వ వికాసం పెంపొందించే విదంగా, ఆర్ట్ ఊ క్రాఫ్ట్ కథల పఠనం,క్రీడాలు, సైన్స్ ఉపయోగాలు, కంప్యూటర్ నైపుణ్యాలు,నృత్యం, సంగీతం, అభకస్, క్విజ్, కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. పాఠశాలలోని 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు ఇట్టి సమ్మర్ క్యాంప్ లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారని



అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ గంధం మనోజ్,నాయకులు పూదరి ప్రశాంత్, స్పోర్ట్స్ మాస్టర్ సుంచు అనిల్, అబాకస్ మాస్టర్ దరిపెల్లి రవి, సంగీతం మాస్టర్ దివ్య,డ్యాన్స్ మాస్టర్,అనాణ్యశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చందుర్తి మండలం రైతులకు సూచన....

## ఏ ఈ ఓ యోగేశ్వర్...

చందుర్తి, మే 25, మేకార్తి దినపత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లో ని అనంతపల్లి,రామన్నపేట, చందుర్తి గ్రామాల రైతులకు వర్ష కాలం పంట గా సన్న రకాల వడ్లను సాగు చేయాలనీ ఏ ఈ ఓ యోగేశ్వర్ ఒక ప్రకటన లో తెలిపారు. అలాగే ఈ 8 రకాల సన్న వడ్లు పందించండి తెలంగాణా ప్రభుత్వం ఇచ్చే 500 బోనస్ పొందండి అని తెలిపారు.

# ఘనంగా పెళ్లిరోజు వేడుకలు.



మేకార్తి దినపత్రిక మే 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

మద్దూర్ మండలం లద్దునూరు గ్రామానికి చెందిన పాకాల ఇస్సాకు జయ 25 సంవత్సరాల (సిల్వర్ జూబ్లీ) పెళ్లిరోజు వేడుకలు దైవ సేవకులు టి డేవిడ్ పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. డేవిడ్ పద్మ మాట్లాడుతూ అవధులు లేని ప్రేమానురాగాలతో మీ వై వాహిక జీవితం ఎల్లప్పుడూ ఆనందంగా, సుఖ సంతోషాలతో సాగి పోవాలని అని అన్నారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇస్సాకు జయ దంపతులు మాట్లాడుతూ పిలువగానే మా పెళ్లి రోజుకు వచ్చి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# వేతనాల పెంపు చేయడం లేదని చెవిలో పువ్వు పెట్టుకొని గన్నేరువరం మండల కేంద్రంలో ఐకెపి వివోఏ లా నిరసన

మేకార్తి దినపత్రిక మే 25 గన్నేరువరం మండల ప్రతినిధి



గన్నేరువరం మండల కేంద్రంలో తెలంగాణ ఐకెపి వివోఏ లా సమస్యల పరిష్కారం కొరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి మండల సమైక్య ఎదురుగా గన్నేరువరం మండలం వివో ఎలా యూనియన్ ఆధ్వర్యంలో చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గన్నేరువరం మండల ఐకెపి వివోఏ లా అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18,వ తేదీ నుంచి శాంతియుత సమ్మె చేపట్టడం జరుగుతుంది అని ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలైనా కూడా వివోఏ లా వేతన పెంపుదల చేయడం లేదు మరియు శ్రమదోపిడికి గురవుతున్నాము అని తెలపడం జరిగింది ప్రభుత్వం తన మేనిఫెస్టో పెట్టిన విధంగా ప్రతి వివోఏ 20,వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని మరియు హెచ్ఆర్ పాలసీవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గన్నేరువరం మండల వ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వివో ఎలా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివో ఏల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్ మండల కార్యదర్శి వడ్లకొండ పద్మ కోశాధికారి నల్ల శ్రీజ ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ వివిధ గ్రామాల వివోఏలు పాల్గొనడం జరిగింది



# ఏసీబీ వలలో చిక్కిన పాలకుర్తి ఇరిగేషన్ DE శ్రీకాంత్

హన్మకొండలోని తన ఇంట్లో కాంట్రాక్టర్ వద్ద నుండి 50 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

# బోరు మోటర్ ప్రారంభం

మేకార్తి దినపత్రిక మే 25 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని 15 వార్డు సాదబేగం ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ తో కలిసి బోరు మోటర్ ప్రారంభించారు, వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఇక్కడి కాలనీవాసులకు త్రాగునీటి సమస్యతో బాధపడుతున్నారని తెలుసుకొని స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్ తెలియజేయడంతో స్పందించి వెంటనే బోరు మోటారు ఇప్పించారని కాలనీవాసుల తరఫున నా తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ నీటి సమస్య ఏ వార్డులో ఉన్న మా దృష్టికి తీసుకొచ్చినట్లు అయితే తప్పకుండా వెంటనే స్పందించి త్రాగునీటి సమస్య తీరుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, కాలనీవాసులు శోభ ఖాన్ సాప్, అమీర్ ,ఇమ్రాన్ ఖాన్, రామా గౌడ్ సుధా, ఉన్నారు

# ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

మేకార్తి, దినపత్రిక (మే 25) గన్నేరువరం మండల ప్రతినిధి



మే 11,వ తేదీ నుండి మే 25 వరకు జడ్.పి.హెచ్.ఎస్ ప్రైమరీ, పాఠశాలలో జరిగిన వేసవి శిబిరం నేడు ముగింపు కార్యక్రమం జరిగింది ఈ 15 రోజులు పాటు విద్యార్థులకు డ్రాయింగ్ యోగ క్యారం చెస్ మరియు క్విజ్ కరాటే కార్యక్రమాల యందు విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కే రామయ్య మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరం వినియోగించుకున్న విద్యార్థిని విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు. పిల్లలకు కార్యక్రమాల ద్వారా క్రమశిక్షణ ఆరోగ్యం బాగా ఉంటుందని నైపుణ్యాన్ని ఆటపాటల ద్వారా పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గన్నేరువరం సర్పంచ్ రంగనవేని లచ్చి నర్సు, ఉప సర్పంచ్ రామంచ స్వామి కె, రామయ్య, రంగనవేని దేవరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు

# సిపిఎం పార్టీ సిరిసిల్ల పట్టణ కార్యదర్శిగా ఎలిగేటి రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక

**– సిపిఎం జిల్లా కార్యదర్శి ము శం రమేష్**

మేకార్తి దినపత్రిక మే 25 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ఈరోజు పట్టణ కమిటీ సమావేశం సిరిమల సత్యం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిరిసిల్ల పట్టణ కార్యదర్శిగా. రాజశేఖర్ గారికి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సందర్భంగా జిల్లా కార్యదర్శి ము శం రమేష్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన పట్టణ కార్యదర్శి పట్టణంలో ప్రజా సమస్యలపై పోరాడాలని. పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు ఈ సమావేశంలో . జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి.పట్టణ కమిటీ సభ్యులు అన్నల్ దాస్ గణేష్. సురం పద్మ. మిట్టపల్లి రాజమల్లుగాక. జిందం కమలాకర్. రమేష్. తదితరులు పాల్గొన్నారు

# గంభీరావుపేటలో కేటీఆర్ కుమారుడు హిమాన్ష్ కేజీ టు పీజీ ప్రాంగణాన్ని సందర్శన

మేకార్తి దినపత్రిక మే 25 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని కేజీ టు పీజీ ప్రాంగణాన్ని కేటీఆర్ కుమారుడు హిమాన్ష్ సోమవారం రోజు సందర్శించారు, ప్రాంగణంలో అంగన్వాడి సెంటర్లు, డిగ్రీ పీజీ కాలేజ్ వసతులు, డైనింగ్ హాల్, ప్రైమరీ స్కూల్ గల వసతులు, తెలంగాణలోని మొట్టమొదటి కేజీ టు పీజీ ప్రాంగణాన్ని చూసి చాలా బాగుందని అన్నారు వారి వెంట మాజీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, బాలరాజ గౌడ్, దమ్మన్నపేట సర్పంచ్, చంద్రశేఖర్ రెడ్డి, , ఉప సర్పంచ్, కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు,వివిధ మాజీ మండల అధ్యక్షులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ మార్కెట్ డైరెక్టర్లు, టౌన్ అధ్యక్షులు, అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు బండ రమేష్. మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# ఆత్మ నియోజకవర్గ కమిటీ చేర్మెన్ ను సాలువాతో సన్మానించిన' కాంపల్లి 'శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక మే 25 ముస్తాబాద్



ఇటీవల రాజన్న సిరిసిల్ల ఆత్మ కమిటీ చేర్మెన్ గా నియమితులు ఐనా కొండం రాజిరెడ్డి ని కాంగ్రెస్ నాయకులు, మండల అంబేద్కర్ సంఘము అధ్యక్షులు కాంపెల్లి శ్రీనివాస్ ముస్తాబాద్ మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో శాలువా తో సత్కారించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులుగా అందరి మన్ననలు పొందిన కొండం రాజిరెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ గా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డీ నియమించడం పట్ల వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆత్మ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జెల రాజు,కాంగ్రెస్ నాయకులు ఉచిడి బాల్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు

# వేములవాడలో కల్వకుంట్ల హిమాన్ష్ సందడి.

**భీమేశ్వరస్వామికి కోడె మొక్కు చెల్లించిన కేటీఆర్ తనయుడు**

మేకార్తి దినపత్రిక మే 25 వేములవాడ



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం భీమేశ్వరాలయంలో సోమవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనుమడు, కేటీఆర్ తనయుడు హిమాన్ష్ తన స్నేహితులతో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సంప్రదాయ ప్రకారం హిమాన్ష్ కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం గర్భాలయంలో స్వామివారికి అభిషేకం, విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనం అందించగా, దేవస్థాన ఈఓ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. హిమాన్ష్ రాకతో ఆలయ ప్రాంగణం ఒక్కసారిగా సందడిగా మారింది. ఆయనను చూసేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు యువత, అభిమానులు పోటీపడ్డారు.

# రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**– మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళ్ రావు**

మేకార్తి దినపత్రిక మే 25 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.




మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లోని ఆగ్రోస్ 2 రైతు ఉత్పత్తిదారుల సంస్థ కేంద్రం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సబ్సిడీ పచ్చిరొట్టె, జీలుగు విత్తనాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళ్ రావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో రైతులకు పచ్చిరొట్ట, జీలుగ,విత్తనాలను పంపిణీ చేస్తుందన్నీ , దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాబోయే వానాకాలం పంట కోసం ఆన్ లైన్ ద్వారా నే విత్తనాలను పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెహమ్మద్ ముజామిల్, సంద్రుగు సతీష్, షాప్ యజమాని అల్లం శ్రీకాంత్ యాదవ్, ఊరడి యాదగిరి యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్‌లో దోచేసుకుంటున్న ఏపీ కూటమి ప్రభుత్వం

మేకార్తి దినపత్రిక




దేశంలోని అన్ని రాష్ట్రాలు తమ వాటాగా డీజిల్, పెట్రోల్‌పై పన్ను తగ్గించుకుంటుంటే.. చంద్రబాబు మాత్రం మరింత బాదుడుఏపీలో ధరలు చూసి.. భయపడిపోతున్న సామాన్యులు. పెట్రోల్, డీజిల్ ధరలు ఎప్పుడు తగ్గిస్తారూ అంటున్న ఏపీ

# వేం నరేందర్ రెడ్డి ఎన్నిక రాష్ట్రానికి గర్వకారణం ఎంపీ కడియం కావ్య

మేకార్తి దినపత్రిక

ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు వేం నరేందర్ రెడ్డి సహనం,చిరునవ్వుతో ముందుకు సాగే నాయకుడు వేం నరేందర్ రెడ్డి ప్రజాస్వామ్య హక్కులను బీజేపీ విస్మరిస్తోంది ప్రశ్నించే యువత అకౌంట్ల బ్లాక్ చేయడం బీజేపీ అసహన రాజకీయాలకు నిదర్శనం దేశంలో జరుగుతున్న అన్యాయాలను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది రాష్ట్ర అభివృద్ధిలో సీఎం రేవంత్ రెడ్డి రాకెట్ అయితే.. వేం నరేందర్ రెడ్డి నిప్పురవ్వ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి సన్మానోత్సవ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్‌కు విచ్చేసిన వేం నరేందర్ రెడ్డి కి ఎంపీ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వెంటనే బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను నిరసిస్తూ పార్లమెంట్ మెట్లపై జరిగిన ఆందోళనలో వేం నరేందర్ రెడ్డి తమతో కలిసి పాల్గొనడం శుభసూచికమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహనతో పాటు పార్లమెంటరీ వ్యవహారాల్లో అనుభవం కలిగిన నాయకుడిగా ఆయన సేవలు దేశ స్థాయిలో తెలంగాణ స్వరాన్ని మరింత బలంగా వినిపిస్తాయని పేర్కొన్నారు.
దేశ ప్రజలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులను బీజేపీ ప్రభుత్వం విస్మరిస్తోందని ఎంపీ విమర్శించారు. "కాక్రోచ్ జనతా పార్టీ" అనే పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండగానే ప్రశ్నించే యువత అకౌంట్లను బ్లాక్ చేయించడం బీజేపీ అసహన రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. దేశంలో జరుగుతున్న అన్యాయాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్భయంగా ప్రశ్నిస్తున్నారని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకెట్‌లా ముందుకు దూసుకెళ్తుంటే, ఆ రాకెట్‌కు నిప్పురవ్వలా వేం నరేందర్ రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు. చిరునవ్వుతో, సహనంతో, అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయకుడు వేం నరేందర్ రెడ్డిని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని



ఆకాంక్షించారు.వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావడంలో వేం నరేందర్ రెడ్డి కృషి ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండాసురేఖ, ధనసరి అనసూయ సీతక్క, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, జాటోత్ రామ్ చందర్ నాయక్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

మేకార్తి, దినపత్రిక (మే 25) గన్నేరువరం మండల ప్రతినిధి



మే 11,వ తేదీ నుండి మే 25 వరకు జడ్.పి.హెచ్.ఎస్ ప్రైమరీ, పాఠశాలలో జరిగిన వేసవి శిబిరం నేడు ముగింపు కార్యక్రమం జరిగింది ఈ 15 రోజులు పాటు విద్యార్థులకు డ్రాయింగ్ యోగ క్యారం చెస్ మరియు క్విజ్ కరాటే కార్యక్రమాల యందు విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కే రామయ్య మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరం వినియోగించుకున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలకు కార్యక్రమాల ద్వారా క్రమశిక్షణ ఆరోగ్యం బాగా ఉంటుందని నైపుణ్యాన్ని ఆటపాటల ద్వారా పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గన్నేరువరం సర్పంచ్ రంగనవేని లచ్చి నర్సు, ఉప సర్పంచ్ రామంచ స్వామి కె, రామయ్య, రంగనవేని దేవరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు

## పారిశుద్ధ కార్మికురాలని బాధించిన పోలీసులను బల్దియ అధికారిని స్పెండ్ చేయాలి....

**- మానేరు బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపత్ ఉదయ్ కుమార్**

మేకార్తి దినపత్రిక (మే 25) గన్నేరువరం మండల ప్రతినిధి

గన్నేరువరం పారిశుద్ధ్య మహిళ కార్మికురాలిని అక్రమంగా ఇంట్లో పనికి పెట్టుకుని చేయని నేరానికి వేధింపులకు గురి చేసిన బల్దియా అధికారిని, దొంగతనం పేరుతో చిత్రహింసలు పెట్టిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మానేరు బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బల్దియ అధికారిని బంగారు నగలను తన కారులో నే పెట్టుకుని పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చి, ఫిర్యాదు పేరుతో పోలీసులచే వేధించడం, చేయని నేరానికి పోలీసులు మహిళను ఇష్టం వచ్చినట్లు కొట్టడం దారుణమని అన్నారు. లక్ష్మిని వేధించిన పోలీసు అధికారులను , బల్దియ అధికారిని ఉన్నత అధికారులు విచారణ చేపట్టి కఠినంగా శిక్షించాలని కోరారు

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

మేకార్తి దినపత్రిక మే 25. ముస్తాబాద్



ముస్తాబాద్ మండల కేంద్రంలోనీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ఏళ్ళ బాల్రెడ్డి ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్క ప్రణాళికతో సీఎంఆర్ఎఫ్ నిధులను పేద మధ్యతరగతి వాళ్లకు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది అన్నారు మండలానికి దాదాపుగా 22 చెక్కులు వచ్చాయి దీని ద్వారా 9 లక్షల 50వేల రూపాయల వరకు పేద మధ్యతరగతి వారు లబ్ధి పొందారు అన్నారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆత్మ కమిటీ చేర్మేన్ కొండం రాజిరెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,ఉచ్చిడి బాల్ రెడ్డి మిరుదొడ్డి భాను,రంజాని నరేష్,శీల ప్రశాంత్,షాదుల్ పాప, బండారి సాయి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన రైతు సంఘము జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్

**- ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలను పెట్టండి**
**- ధాన్యమును తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోండి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్**



మేకార్తి దినపత్రిక

ఈరోజు రైతు సంఘం ఆధ్వర్యంలో రామ్ సాన్ పల్లి , అందోల్ లోవడ్లకొనుగోలుకేంద్రాన్నిసందర్శించడంజరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభమైన నాటి నుండి సరియైన లారీలు లేక రోజుల తరబడి వడ్లు తెచ్చుకొని కొనుగోలు కేంద్రాలలో రైతులు పడిగాపులుకాస్తు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రామ్ సాన్ పల్లి ఐకీపీ సెంటర్ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు సేకరిస్తున్నారు ఈ యొక్క సెంటర్ కు కొత్తపల్లి, తాండ, మూడు గ్రామాల రైతులు వడ్లను తెచ్చి అమ్ముతున్నారు ఇప్పటివరకు కేవలం 12 లారీలు మాత్రమే కొన్నారని ఇంకా సుమారు 15 లారీల పైనవడ్లుఅమ్మకాలకు రైతులు వద్ద వడ్లుఉన్న లారీలను సరఫరాచేయకపోవడంతో. వడ్లు అన్ని బయట ఆరబెట్టి ఉండడంతో ఎండలోఎండిపోతున్నాయి. వర్షం వస్తే రైతులు వాటిని ఎక్కడ పెట్టాలి. కనుక తక్షణమే లారీలను సరఫరా చేసి రైతుల వద్ద ఉన్న వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . అందోల్ లో నెల రోజుల నుండి వడ్ల కొనుగోలుప్రారంభమైనప్పటికీ కేవలం 7 మంది లేబర్ తోని ఐకెపి వారు వడ్ల కొనుగోలు చేస్తున్నారని లేబర్ లేక లారీలు రాక గత నాలుగు రోజుల నుండి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటివరకు ఈ యొక్క సెంటర్ ను ఏ ఒక్క అధికారి తనిఖీ చేయకపోవడంతో ఐకెపివాళ్లు ఇష్టానుసారంగావడ్లకొనుగోలుచేస్తున్నారని. అడిగిన రైతుల పట్ల దురుసుగా వివరిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ఈ యొక్క సెంటర్ సంచులు లేకఅత్యధిక రైతులు ఇబ్బందులు పడుతున్నారు ఈ యొక్క కేంద్రం కు మరిన్ని లారీలు సరఫరా చేసి రైతుల నుండి వడ్ల కొనుగోలు చేయాలని, వర్షం వస్తే. రైతులకు తీవ్రనష్టంజరుగుతుందని తక్షణమే, అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలనుసమకూర్చాలనిఆయనప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన రైతులకు వెంటనే డబ్బులుచెల్లించాలని రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద మంచినీటి నీటి సౌకర్యం కల్పించి వర్షం వస్తే దాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని రాత్రి వేళల్లో వసతి సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. రైస్ మిల్లర్లు ధాన్యం దించుకోవడంలో నిర్లక్ష్యం కారణంగా లారీలు అక్కడే నిలిచిపోవడంతో కొనుగోలు కేంద్రాలకు రెండు మూడు రోజులకు ఒకసారి వస్తున్నాయి. ఇలాంటి నిర్లక్ష్యం చేస్తున్న రైస్ మిల్లర్ పై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో. అందోల్ మండల రైతు సంఘం నాయకులు ప్రభాకర్, నరేందర్ గౌడ్ ,రైతులు సాయిలు సంజీవులు యాదయ్య రాములు సుధాకర్ శ్రీనివాస్, నర్సింలు రాములు ఊశయ్య తదితరులు పాల్గొన్నారు

## పారువెల్లలో గాలివాన బీభత్సవం...

**ఈదురు గాలులకు నేలకూలిన చెట్లు, ఎగిరిపోయిన రేకులు, ధ్వంసమైన ట్రాక్టర్లు**

మేకార్తి దినపత్రిక( మే 25) గన్నేరువరం మండల ప్రతినిధి



గన్నేరువరం మండలంలోని పారువెల్ల గ్రామంలో సోమవారం కురిసిన అకాల వర్షానికి బలంగా వీచిన ఈదురు గాలులకు గ్రామం అతలాకుతులమైంది. గ్రామంలోని లక్ష్మీ గణపతి పౌల్ట్రీ ఫామ్ రేకులు ఈదురు గాలులకు ఎగిరిపోయే ధ్వంసం అయ్యాయి. గ్రామానికి చెందిన యాళ్ల శ్యామల కు చెందిన రేకుల ఇల్లు రేకులు ఎగిరిపోవడంతో పూర్తిగా ధ్వంసమైంది. యల్ల రాజిరెడ్డికి చెందిన బిల్డింగ్ గోడలు ధ్వంసమయ్యాయి. రెడ్డవేని కనకయ్య కు చెందిన ట్రాక్టర్ల పైన పెద్ద తుమ్మ చెట్లు విరిగిపడి ట్రాక్టర్లు ధ్వంసం అయ్యాయి. పెద్ద సంఖ్యలో విద్యుత్ స్తంభాలు విరిగిపడి గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

# ముస్తఫానగర్ గ్రామంలో వివో. భవనముకు కు భూమి పూజ

మేకార్తి దినపత్రిక మే 25 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సోమవారం ముస్తఫా నగర్ గ్రామంలో ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీరేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బండ సుకన్య దేవయ్య గారి ఆధ్వర్యంలో వివో బిల్డింగ్ భూమి పూజ. నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ దేవేందర్ వార్డ్ సభ్యులు చెరిపెల్లి సరస్వతి వీరబోయిన రమేష్ దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఏపిఎం జయసుధ సీసీ బాబు వివో అధ్యక్షురాలు శివందిసుజాత కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కురాజ ము శివంది వంశీ మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి నరసింహులు వివిధ




మహిళా సంఘాల అధ్యక్షురాలు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com